క్లుప్తంగా

16 నుంచి ఉర్సు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం బాదేషా బౌలీలోగల షామహ్మద్ గౌస్‌పాష ఖాద్రీ అతం షర్ఫీ 3వ ఫాతేహా కార్యక్రమాలు ఈనెల 16 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధి డాక్టర్ మహ్మద్ గయాజ్‌పాష ఖాద్రీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 16న గుస్లే షరీఫ్, జల్సాయే ఫైజానే అవులియా, 17న గంథోత్సవం, ఖవ్వాలి, 18న దీపారాధన, ముషాయిరా, 19న ఖత్మే ఖురాన్ ఉంటాయని తెలిపారు. పలువురు ధార్మిక, మతపెద్దలు పాల్గొంటారని తెలిపారు.

ధరలను నియంత్రించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించాలని కన్స్యూమర్ అవేర్‌నెస్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు అడమ్స్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో కొన్ని వస్తువులకు జీఎస్టీ రసీదు ఇవ్వడం లేదని అన్నారు. నిత్యవసర వస్తువులలో జరుగుతున్న కల్తీనీ అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ఆ శాస్త్రీయ రేట్ల వల్ల వినియోగదారులు ఆర్థికంగా చితికిపోతున్నారన్నారు. విజయ్‌మోహన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ముస్తాఫా, శ్యాం మోహన్, వెంకటేశ్, కొండన్న పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉత్సవాలు



దేవరకద్ర: పట్టణంలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయం 95 వ సప్తాహ మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. అఖండ భజనలు కొనసాగుతున్నాయి. 20 వరకు భజనలు నిర్వహించనున్నారు. 18న ప్రభోత్సవం, 19న రథోత్సవం, 20న జాతర తదితర కార్యక్రమాలు ఉంటాయి.

మాటతీరు మార్చుకోవాలి

బాలానగర్: డీకే అరుణపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి దిగజారుడు మాటలు మానుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే దేశంలో వంశీచందర్ రెడ్డి మాట్లాడిన తీరు సిగ్గుచేటన్నారు. కేంద్రంలో మళ్లీ భాజపానే అధికారంలోకి రానున్నదని అన్నారు. మండల అధ్యక్షుడు పానుగంటి శ్రీశైలం, మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మురళీ, చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

చిన్నచింతకుంట: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ సమస్యలపై ఈ నెల 18న హైదరబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలో ఎక్లస్‌పూర్ రైతు మండలి ఆధ్వర్యంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నాయకులు ఎర్ర మోహన కృష్ణ, సావిత్రి బాయి పూలే మహిళ సంఘం అధ్యక్షులు గన్నారపు సరోజన విడుదల చేశారు. రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు రాంచంద్రయ్య, లింగమయ్య, రాజు, మహేష్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతాం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటుదామని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ముదిరాజ్, బీసీ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ బరిలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ముగ్గురు రెడ్డి కులాలకు చెందిన వారే ఉన్నారన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు ఏ పార్టీ కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా ముదిరాజ్‌లను ప్రధాన పార్టీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర బీసీ నేత కున్సీ నూగప్ప ఎంపీ బరిలో నిలుస్తున్నట్లు చెప్పారు. బీసీ ఓటర్లందరూ చైతన్యంతో ముందుకువచ్చి ఓట్లు వేయాలని కోరారు. గతంలో నారాయణపేట అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన కున్సీ నూగప్ప.. అప్పటి ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో కృష్ణ ముదిరాజ్, సంజీవ్, పెద్ద విజయ్‌కుమార్, మైత్రి యాదయ్య, రజినీకాంత్, నర్సింహులు, శేఖర్ ఉన్నారు.





మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ..



జిల్లాకేంద్రంలోని విద్యుత్‌భవన్‌లో.



కోయిల్‌కొండలో ..



భూత్పూర్‌లో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి

అంబేడ్కర్ మార్గంలో నడుద్దాం



రాజాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.

సమ సమాజ నిర్మాణమే అంబేడ్కర్ లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జాతి నిర్మాణానికి చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ సాయిబాబా, రాములుయాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్, జడ్చర్ల తదితర చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో మాట్లాడారు.

పాలమూరు యూనివర్సిటీలో స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డైరెక్టర్ భూమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో డైరెక్టర్ కాడం శ్రీనివాస్, నగేష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంబాబు, రమాకాంత్, యుగంధర్‌రెడ్డి, నాగిరెడ్డి, జైపాల్‌రెడ్డి, భూపతిసింగ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు రవికిషన్‌రెడ్డి, మాలమహానాడు నాయకులు నర్సింహయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం భూత్పూర్ చౌరస్తాలో, మూసాపేట మండలం వేముల, అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు భూత్పూర్ చౌరస్తాలో నివాళి అర్పించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఓ మహమ్మద్ ఖాజా, ఆర్‌ఐలు టి.నర్సింహులు, రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తొమ్మిదో వార్డు పరిధిలోని పాలకొండలో కౌన్సిలర్ మూషా నరేందర్, తీగల ఆంజనేయులు, సురేందర్‌యాదవ్, మన్యం, కాలే నరేందర్, కాలే రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొత్తబస్టాండు సమీపంలోని విగ్రహానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జిల్లా అధ్యక్షుడు పట్నం చెన్నయ్య ఆధ్వర్యంలో సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యుత్‌భవన్‌లో ట్రాన్స్ కో ఎస్ఈ వెంకట ప్రతాప్, ఏఏఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, పట్టణ అధ్యక్షుడు షేక్ బాబుమియా తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్ భాస్కర్‌రెడ్డి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్మాపూర్‌లో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలే- అంబేడ్కర్ జాతర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయపల్లి నర్సిములు అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కావలి కృష్ణయ్య, యాదయ్య పాల్గొన్నారు.

దేవరకద్రతో పాటు కౌకుంట్ల మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



కొల్లూర్‌లో..

మిడ్జిల్‌లో తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల



ధర్మాపూర్‌లో..



గోపన్‌పల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



గాధిర్యాల్‌లో ..



అప్పంపల్లిలో..



పెద్దర్పల్లిలో ..



మిడ్జిల్ తహసీల్దార్ కార్యాలయంలో ..

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



నివాళి అర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తేనే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అర్పించినట్లని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జార్జిరెడ్డి ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, జిల్లా అధ్యక్షుడు మారుతి, ప్రధాన కార్యదర్శి సీతారాం, హన్మంతు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి

నవాబుపేట: రాముడి గుడి కట్టి ప్రతి ఇంటికి అక్షంతలు పంపిస్తే బీజేపీ ఓటేద్దామా అని బీఆర్‌ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నవాబుపేటలో మండల అధ్యక్షుడు నర్సింహులు అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమర భేరిలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణకు మేలు జరుగుతుందన్నారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను ఏకవచనంతో మాట్లాడడం సబబు కాదన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డిలు అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా రాములు

భూత్పూర్: బీజేపీ పట్టణ మోర్చా ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడిగా మేతరి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వివరాలను మోర్చా జిల్లా అధ్యక్షుడు కె.శ్రీకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్ని మాపక వారోత్సవాలు



జడ్చర్ల: పట్టణంలో ఆదివారం అగ్ని మాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 1944లో ముంబై డాక్ యార్డులో జరిగిన ఘటనలో అసువులు బాసిన అగ్ని మాపక సిబ్బందికి నివాళి అర్పించినట్లు వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

బీజేపీలో చేరిక



బాలానగర్: పెద్దాయపల్లికి చెందిన వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో డీకే అరుణ సమక్షంలో యువత భారీ సంఖ్యలో ఆదివారం బీజేపీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులమోని నర్సిములు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యం'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బీజేపీ సంకల్పపత్రం తయారుచేశామని ఆ పార్టీ రాష్ట్ర కోశాధికారి బి.శాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని వర్గాల నుంచి, అనేక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు తీసుకుని మేనిఫెస్టో రూపొందించామన్నారు. కేంద్రంలో పదేళ్ల ఎన్డీయే ప్రభుత్వ విజయాల సమగ్ర అవలోకనాన్ని సంకల్పపత్రం తెలియజేస్తుందన్నారు. మళ్లీ నరేంద్రమోదీని ప్రధాని చేయడానికి, వికసిత భారత్ నిర్మాణంలో తెలంగాణలోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బడుగు, బలహీనుల పార్టీ కాంగ్రెస్



హన్వాడ: బడుగు, బలహీనుల పార్టీ కాంగ్రెస్ అని ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వెంకటమ్మకుంటతండా, రాంనాయక్, ఏనెమీది తండా తదితర చోట్ల పర్యటించారు. బీజేపీ ధనవంతులకు కొమ్ముకాస్తుందని, భారతరాజ్యాంగంలో బడుగుబలహీనులకు కేటాయించిన చట్టాలను రద్దుచేసే యోచనలో ఉందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. మండల అధ్యక్షుడు మహేందర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ సమన్వయకర్త కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మోదీపూర్, కోత్లాబాద్ గ్రామాల్లో నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రవీందర్, రాజారఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై ఫిర్యాదు

భూత్పూర్: కులం పేరుతో దూషించడంతో పాటు, దాడి చేసిన వారిపై బాధితుడు అడ్డాకుల పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం ప్రకారం అడ్డాకుల ఎంపీటీసీ సభ్యుడు వంకని గణేష్ బలీదుపల్లిలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆర్‌అండ్‌బీ రోడ్డు వద్ద చలి వేంద్రం ఏర్పాటుకు తడకలతో కూడిన గుడిసె నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రాంరెడ్డి, అతడి తల్లి భారతమ్మ గణేష్‌ను కాలర్ పట్టుకొని బలంగా తోసేశారు. కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదులో వివరించారు.

ఉచిత వైద్య శిబిరం

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో ఆదివారం సీఎస్ఎస్ హెల్త్‌కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. దాదాపు 101మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కన్వీనర్ అబ్దుల్ నయీం, క్యాంప్ కో-ఆర్డినేటర్ మహ్మద్ అదీమ్, టెక్నిషియన్లు ప్రభాకర్, రాజు, హలీం, రేష్మబేగం పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

భూత్పూర్: మూసాపేట మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప గుట్టలో వెలసిన సంకల్ప సిద్ధి హరిహర పుత్రుడు అయ్యప్ప క్షేత్రంలో విశేష పూజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఉదయం గణపతి, కుమారస్వామి, షిరిడి సాయి విగ్రహాలకు పంచామృత అభిషేకాలు, మూల విగ్రహాలకు పాలు, పెరుగు, నెయ్యి, తేనే, ఫలాలు, చక్కెరతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకారణతో భక్తులకు విగ్రహ మూర్తులు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు తిరుపతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జంగం మధు, ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్, మాజీ జడ్పీటీసీ రామన్ గౌడ్, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శెట్టి శేఖర్, సభ్యులు కొండయ్య, రాజేష్ గౌడ్, సుధాకర్, మహేందర్, యాదయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మండల పరిధిలోని అయ్యప్ప ఆలయంలో ఆలయ కమిటీ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాన్ని అలంకరించి గణపతి హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్సాహంగా బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



బెల్టులు పొందిన విద్యార్థులతో మాస్టర్లు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. పరీక్షల్లో డి.నాగసుష్మిత, డి.సంజయ్ కుమార్ యాదవ్, ఎస్.సంజయ్ మెరుగైన ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్టులు సాధించినట్లు మాస్టర్ శివకుమార్ తెలిపారు. అదే విధంగా ఎల్లో 8, బ్లూ 10, ఆరెంజ్ 7, మెరూన్ బెల్టులు 7గురు విద్యార్థులు పొందినట్లు తెలిపారు. ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. జీకే షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ కరాటే మాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ జీకే షోటోకాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. మంచి ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం నిరంతరం కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. బ్లాక్‌బెల్టు విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం గణేష్‌నగర్‌లోని షిరిడీసాయి ఆలయంలో 16వ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు ఆలయ ధర్మకర్త పద్మజా గోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆదివారం ఉదయం గణపతి పూజ, అంకుర్పారణ, సుప్రభాత సేవ, కాగడ హారతి, విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, మండపారాధన, సాయంత్రం సంధ్యా హారతి, నవగ్రహ హోమాలు నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ, కాగడహారతి, 21 కలశాలతో స్వామివారికి అభిషేకం, దత్తాత్రేయ మహామంత్ర సాయి మూల అనుష్ఠాన హోమాలు, కుంభాబిషేకం, పూర్ణాహుతి పూజలు, స్వామివారి పల్లకీసేవ నిర్వహించనున్నారు. బాబావారి వార్షికోత్సవ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త కోరారు.